# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 18 మార్చి 2025





## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థినిలు

### కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల హర్షం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు కేటాయించినందుకు విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ను, సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి .పి. జానకి దేవి, ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వో ప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూకళాశాల లో మౌలిక వసతులు ఏర్పాటు తో మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, ఈఈ, ఈ సెక్షన్ వి. ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సెక్షన్ హెచ్ ఓ డి .ఎస్ ఎన్ పద్మావతి .ఈసీ సెక్షన్ ఇంచార్జ్ హెచ్ ఓ డి. విద్యాసాగర్ డిపార్ట్మెంట్



మరియు. హాస్టల్ ఇన్చార్జి. బి.శ్రీనివాస్ గౌడ్. జగదీశ్వర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్.మను చౌదరి





✦ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ✦ అర్జీలను పెండింగులో పెట్టరాదు ✦ ప్రజావాణిలో 43 ఫిర్యాదులు ✦ ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించిన అదికారులు

మిగతా 5లో

## బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



హవేలీ ఘనాపూర్ మేజర్ న్యూస్ : హవేలీ ఘనాపూర్ మండలం తెలంగాణ మెదక్ జిల్లా మహాత్మాజ్యోతిబా. పూలే గురుకుల పాట శాలల్లో 6, 7 .8, 9 తరగతులలో బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ కొరకు విద్యార్థిని, విద్యారులు దరఖాస్తు చేసుకోవాలని మెదక్ జిల్లా హవేలిఘునేపూర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విజయనిర్మల తెలిపారు. ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 20.4.2025 న ప్రవేశ పరిక్ష ఉంటుందన్నారు.

కారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 150,000/-, పట్టణ ప్రాంతి విద్యార్థులకు 20,000/- ఆదాయ పరిమితి. మించకుండదని తెలియజేశారు. కావున అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలియచేశారు.

## ఆన్లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడరాదు : పోలీస్ కమీషనర్.అనురాధ

- యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
- సోషల్ మీడియా వేదికగా ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రోత్సహిస్తే వారి సమాచారం అందించుట
- బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం
- మోసపూరిత ప్రకటనలు నమ్మరాదు
- ఆన్లైన్లో డబ్బులు ఎక్కువ ఇస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో నమ్మరాదు

మిగతా 4లో



## అక్రమ నిర్మాణాలు కూల్చివేత

జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామం 181 సర్వే నంబర్లో గల జర్నలిస్టు కాలనీలో అక్రమంగా నిర్మించిన గదిని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పమన్నారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ యంత్రాంగం స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి కలెక్టర్

✦ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

✦ పజావాణిలో 56 దరఖాస్తుల స్వీకరణ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో



## దళితులను భయపెడుతున్న తహసిల్దార్

*-కంది గ్రామంలో దళిత భూముల కోసం అంబేద్కర్ సంఘాల నిరసన*



కంది మేజర్ న్యూస్ : కంది మండలంలోని కంది గ్రామంలో 656 సర్వే నెంబర్లో ఉన్న దళిత భూములు హెచ్ఎండీ పేరిట ఇస్తున్న వ్యవహారంపై రైతులు, అంబేద్కర్ సంఘాల నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ భూములను రైతుల నుంచి బలవంతంగా తీసుకోవడంతో పాటు, వారికి ఎలాంటి ప్రయోజనం కల్పించకుండా రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాల నుంచి కూడా వంచించారని ఆరోపణలు వచ్చాయి.ఈ వ్యవహారంపై అంబేద్కర్ సంఘాలకు సమాచారం అందిన వెంటనే తహసీల్దార్ను వివరణ కోరగా, భూములు ప్రభుత్వానివా లేక ప్రైవేట్వా అనే విషయంపై స్పష్టత ఇవ్వకుండా, ఎలాంటి ఆధారాలు చూపకుండా మాటలు దాటవేసినట్లు తెలిసింది. సర్వేయర్లు, ఎమ్మార్వోలు రైతులను భయపెట్టేలా, మభ్యపెట్టేలా ప్రవర్తించినట్టు ఆరోపణలు ఉన్నాయి.తమ భూములు తిరిగి తమకు అప్పగించాలనే డిమాండ్తో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పంబలదుర్ల ప్రసాద్, జిల్లా కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో కంది తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో రైతులు బిక్షపతి, శ్రీనివాస్, దుర్గయ్య, జంగయ్య, భారతమ్మ, జయమ్మ, శ్రీశైలం, జిల్లా ప్రణయ్, రాజేందర్, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.రైతులు గత మూడు సంవత్సరాలుగా తమ భూముల కోసం పోరాటం చేస్తుండగా, ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని వాపోయారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి రైతుల భూములను వారికి తిరిగి అప్పగించాలనే డిమాండ్ వ్యక్తమైంది.

## లకుడారం గ్రామాన్ని సందర్శించిన మిషన్ భగీరథ డిఈ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో గత రెండు రోజుల నుండి మిషన్ భగీరథ వాటర్ రాక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ డిఈ. నాగార్జున సోమవారం గ్రామాన్ని సందర్శించి ప్రజలను విషయం అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రెండు రోజులలో సమస్యలు పరిష్కరించి గ్రామ ప్రజలకు తాగునీటి అందిస్తామని తెలిపారు.

## దుబ్బాక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్ల ధర్నా




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: దుబ్బాక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రోజున సీ ఐ టి యు ఆధ్వర్యంలో ఆషా వర్కర్లు ధర్నా నిర్వహించి ఉప తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం సీఐటి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రమోషన్ పిఏఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందని గుర్తు చేశారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని మరణిస్తే మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు ఇస్తామని టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు.ఆషాలతో స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కింది స్థాయి అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేసి ఉద్యోగ భద్రత పిఏఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేష్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి శ్యామల శారద చంద్రకళ సంతోష వసుంధర శోభ లత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెవిఆర్ ఫౌండేషన్ సహకారం




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కె.వి.ఆర్ ఫౌండేషన్ సహకారంతో పరీక్ష మెటీరియల్ను అందజేశారు. సోమవారం కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ జామెంట్రీ బాక్స, పరీక్ష ప్యాడ్, రెండు పెన్నులు ను కెవిఆర్ ఫౌండేషన్ నంగునూరు మండల ఇన్చార్జ్ పప్పు రాజారెడ్డి , వెంకట్ మిత్ర బృందంతో కలిసి మండలంలోని అన్ని ప్రభుత్వ హైస్కూల్లో చదివే లలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

## మంజీరా నది మరో మూసినది కాకుండా చూడాలి

## నక్కవాగు కలుషిత జలాల నుండి మంజీరా నదిని కాపాడాలి

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : మంజీరా నది మరో మూసినది కాకుండా చూడాలని, నక్కవాగు కాలుషిత జలాల నుంచి మంజీరా నదిని రక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఏటిగడ్డ లింగంపల్లి గ్రామస్తులు కలుషితమైన నీటి సీసాలతో ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు , కలుషిత జలాల గురించి వివరించి, తాము తెచ్చిన కలుషిత నీటిని చూపించారు. కలెక్టర్ స్పందించి, కాలుష్యం తీవ్రతను అంచనా వేసేందుకు సంబంధిత పీసీబీ అధికారులను ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీఎం నేత అతిమేల మాణిక్ మాట్లాడుతూ, "గతంలో మంజీరా నది స్వచ్ఛంగా ఉండేది. ఇక్కడి ప్రజలు తాగేందుకు, వంటలకు, స్నానాలకు నది నీటిని ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు పశువులు కూడా తాగలేని స్థితి ఏర్పడింది. పరిశ్రమల నుంచి విడుదలవుతున్న రసాయనాలతో నక్కవాగు పూర్తిగా కాలుష్యమైపోయింది. ఈ వాగు మంజీరాలో కలిసిపోవడం వల్ల నది నీరు కూడా పూర్తిగా కలుషితమైంది. మంజీరా నదిపై నిర్మించిన చెక్డ్యాం వల్ల నీరు నిలిచిపోయి, గ్రామంలో దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలు పెరిగి, ప్రజలు



అంటువ్యాధులతో బాధపడుతున్నారు. గ్రౌండ్ వాటర్ కూడా కలుషితమవుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు నక్కవాగు ద్వారా మంజీరా నదిలోకి కలుషిత జలాల ప్రవాహాన్ని నిలిపివేయాలని, మంజీరా నదిలో పెరిగిన గుర్రపు డెక్క పిచ్చిమొక్కలను తొలగించాలని, పరివాహక గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఎం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఏటిగడ్డ లింగంపల్లి గ్రామస్తులు శ్రీహరి, రమేష్, మల్లేష్, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

### నంగునూరు హై స్కూల్ హెచ్ఎం రామస్వామి గౌడ్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: పదోతరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని నంగునూరు ఉన్నత పాఠశాల హెచ్ ఎం గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు,సోమవారం నంగునూరు హై స్కూల్లో పదోతరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో పదోతరగతి కిలకమని, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా బాగా చదివి పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి,రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు,సిఆర్పి లు పాల్గొన్నారు.

## పీపుల్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు

### పీపుల్స్ వైద్యుల వెల్లడి



సిద్దిపేట మేజర్ న్యూస్:సిద్దిపేట జిల్లా ప్రజల సౌకర్యార్థం స్థానిక పీపుల్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆసుపత్రి వైద్యులు కిషన్,మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి తెలిపారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల పీపుల్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ కిషన్,మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతిలు మాట్లాడుతూ ప్రస్తుతం న్యూరో సర్జరీ,న్యూరాలజీ క్రిటికల్ కేర్,యూరాలజీ,పల్మోనోలజీ,నెఫ్రాలజీ,కార్డియాలజీ సేవలు ఆరోగ్యశ్రీ ద్వారా తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు.త్వరలో ఆర్థో,జనరల్ సర్జరీ సేవలు కూడా అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సౌకర్యాలతో పాటు వెంటిలేటర్ సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు.అత్యవసర సేవలైన వాటిలో ముఖ్యంగా పురుగు మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకొని ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులకు సైతం చికిత్స అందిస్తామన్నారు.కావున ఈ సదవకాశాన్ని సిద్దిపేట జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు పున్నం చందర్,దీపక్ జాదవ్,నిరంజన్,రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలంటే ఆందోళన చెందవద్దు సైకాలజిస్ట్ నవీన్



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : విద్యార్థులు పరీక్షలంటే ఆందోళన చెందవద్దని సైకాలజిస్ట్ నవీన్ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని బాలికల ప్రాథమీక పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. పరీక్షలలో ఎలాంటి ఓత్తిడికి లోను కాకుండా,భయాందోళనకు గురికాకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకొని పరీక్షలను రాయాలని సూచించారు. కష్టపడితినే బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఎంఈఓ వేంకటేశం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దిరాములు. అశ్విని, రాణి, లక్ష్మి, భారతి, నాగవేణి, రాజు తదితరులున్నారు.

# ఆరేపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆరేపల్లి లో గంగమ్మ తల్లి శివుడు లింగం నంది ధ్వజస్తంభ ప్రతిష్టాపనలు సోమవారం వైభవంగా నిర్వహించారు.. ఉదయం నుండి నూతనంగా నిర్మించిన ఆలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారికి శివుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు.. నిజామాబాద్ కు చెందిన బాలయోగి కృష్ణ మహారాజ్ ప్రాణ ప్రతిష్ట.. ఇతర పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ప్రవచనాలు అందించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోయిన వారికినష్టపరిహారం పెంచాలని డిమాండ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పొట్లోళ్ల మల్లేశం

కొండాపూర్ మేజర్ న్యూస్: త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులు నష్టపరిహారము పెంచాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పిలుపునిచ్చిన సందర్భంగా ఈరోజు గిర్మాపూర్ గ్రామ రైతులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది తన అనంతరము వ్యక్తిగత పూచికట్టు పైన వదిలిపెట్టరు ఈ కార్యక్రమంలో భాజాప నాయకులు శంకర్ యాదవ్ బి రాములు ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు జయరాములు టిఆర్ఎస్ రైతులు మల్లేశం నర్సింలు భారత్ భూషణ్ లక్ష్మయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.




# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఆనంద్




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : విధుల పట్ల రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని హుస్నాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఆనంద్ అన్నారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఆనంద్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. వేసవి కాలం ప్రారంభమైన క్రమంలో ప్రజలు ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పునరుద్ధరణ పనులు సరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రజిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరు త్రికోటేశ్వరాలయంలో ఘనంగా కోటి తలంబ్రాలు దీక్ష



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:పుల్లూరు బండపై వెలసిన త్రికోటేశ్వరాలయంలో శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష ఉత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి భద్రాచలంలో వెలసిన సీతారాముల కల్యాణానికి లక్షల మంది భక్తులచే కోటి తలంబ్రాల సమర్పణలో భాగంగా సోమవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు బండ త్రికుటేశ్వర దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష ను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాణానికి కోటి తలంబ్రాలు అందించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ శ్రీకారం చుట్టిందని, భద్రాచల దేవస్థానం వారు తనకు 250కిలోల వడ్లను అందించారని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే కోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నానన్నారు. త్రికుటేశ్వరలయం లో 100మందికీ పైగా భక్తులు పాల్గొని 3గంటలపాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి తనకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాలకిషన్, భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ అందించాలని
## గొట్టిముక్కుల గ్రామస్తుల వినతి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామస్తులు సోమవారం పేటలోని విద్యుత్ శాఖ కార్యాలయానికి చేరుకొని తమ గ్రామ శివారులోని పంట పొలాలకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించారు.. రాత్రి సమయంలో కరెంటు సరఫరా చేయడం వల్ల మా యొక్క పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరిగా నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయాలని గ్రామస్తులు అందరూ కలిసి విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం సమర్పించారు.. ఈ



కార్యక్రమంలో గొట్టిముక్కులకు చెందిన గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు అదుపుతప్పి ఇద్దరి గాయాలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని ఉత్తులూరు గ్రామ శివారులో ఆదివారం రాత్రి కారు అదుపుతప్పి ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పల్లెగడ్డ గ్రామానికి చెదిన మహేష్ ఉత్తులూరు గ్రామానికి బంధువుల వద్దకు వచ్చాడు. ఆదివారం రాత్రి మహేష్ ఉత్తులూరు గ్రామానికి చెందిన రాజు ఇద్దరు కలిసి మద్యం తాగి కారులో పెద్దశంకరంపేట వైపు వెళ్తుండగా కారు ఉత్తులూరు బ్రిడ్జి వద్ద కారు అదుపు తప్పి కీ నకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మహేష్ రాజులకు తీవ్ర గాయాలు కాగా 108 కి సమాచారం అందించగా వారిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష




కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తుల పై డ్రంక్ & డ్రైవ్ కేసులు చేయగా, ఈ రోజు తేదీ 17-03-2025 నాడు గౌరవనీయులైన సంగారెడ్డి మార్నింగ్ కోర్ట్ మేజిస్ట్రేట్ గారు మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి అనగా 1. పార్వతి విష్ణు S/o శంకరయ్య, గ్రామం ఉత్తరపల్లి, మం,, కంది గారికి (03) రోజుల జైలు శిక్ష మరియు 2. CH. అంకయ్య S/o ఏడుకొండలు, గ్రామం,, కందుకూరు, ప్రకాశం జిల్లా గారికి (02) రోజుల జైలు శిక్షను విధించగా, వారిని కేంద్ర కారాగారము సంగారెడ్డి (కంది) కి తరలించారు.

# మాజీ మంత్రి తనయుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి చేయూత



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: చేర్యాల : మాజీ మంత్రి నిమ్మ రాజిరెడ్డి తనయుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఓ నిరుపేద కుటుంబానికి చేయూతను అందించాడు. చేర్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుస్క కృష్ణ తల్లి నర్సవ్వ ప్రమాదవశాత్తు కిందపడి తొంటి ఎముక విరిగి గత కొంతకాలంగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తనయుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, మనవడు నిఖిల్ రెడ్డి, కోడలు నిమ్మ అనిత లుసోమవారం కలిసి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత గుస్క కృష్ణ కు ఆర్థిక సహాయం అందజేశారు.

# ఆన్లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడరాదు : పోలీస్ కమీషనర్.అనురాధ

- యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
- సోషల్ మీడియా వేదికగా ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ లను ప్రోత్సహిస్తే వారి సమాచారం అందించుట
- బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం
- మోసపూరిత ప్రకటనలు నమ్మరాదు
- ఆన్లైన్లో డబ్బులు ఎక్కువ ఇస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో నమ్మరాదు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని పోలీస్ కమిషనర్ అనురాధ సోమవారం రోజున పత్రికా ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందన్నారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని పేర్కొన్నారు.ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారని అన్నారు.బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్లైన్ బెట్టింగ్ , ఆన్లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

# హాస్టల్ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గురుకుల పాఠశాల్లో నెలకొన్న సమస్యలపై శాసనసభ వేదికగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గళమెత్తారు. దుబ్బాక మండలం లోని హబ్సిపూర్ లో గల జ్యోతి భా పూలే గురుకుల పాఠశాలలో అఖిల్ అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన విషయాన్ని ప్రస్థావించారు. ఇంత పెద్ద సంఘటన జరిగినా బయటకు పోకక్కుండా జిల్లా అధికారులు సిబ్బంది పై ఒత్తిడి తీసుకు రావడం జరిగిందన్నారు. అబ్బాయి రెండు రోజులు స్పృహ లేకుండా ఉన్నాడని నేడు స్పృహ లోకి రావడం జరిగిందన్నారు. తాను ఎంపీ గా ఉన్నప్పటి నుండి నేటి వరకు హస్టల్ ను తనిఖీ చేస్తున్నానని నేడు పరిస్థితి దుర్భరంగా తయారయ్యాయన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఘటన బయట రాకుండా అధికారులు అడ్డుకోవడం కాదని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

# వైభవంగా కొనసాగుతున్న

## తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు



కౌడిపల్లి మేజర్ న్యూస్: అందరి కోరికలను నెరవేరుస్తూ భక్తుల పాలిట కొంగబంగారమై విరాజిల్లుతున్న శ్రీ తనికి నల్ల పోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలల్లో భాగంగా మొదటి రోజు సోమవారం నాడు అమ్మవారికి ఆలయ పూజారులు శివప్ప, విఘ్నేష్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు, ధ్వజారోహణము, అభిషేకము, గణపతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తునికి గ్రామానికి చెందిన తాళ్ళ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో నుంచి పసుపు కుంకుమలను అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఇలా చేయడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తోంది. జాతర ఉత్సవాలు ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి మరియు ఆలయ కమిటి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో పందిరి వేసి ఆలయానికి విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. అమ్మవారినీ, ఆలయాన్ని పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారినీ దర్శించుకుని ఆశీస్సులను పొందుతున్నారు. జాతరలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు
జాతరలో భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు ను కూడా ఏర్పాటు చేశారు. అలాగే మహిళలకు స్నానాలు చేసుకొనుటకు స్నానపు గదులు , మరుగుదొడ్లు,





అత్యవసర వైద్యసేవల కోసం 108 అంబులెన్స్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రక్షణ కొరకు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహింస్తున్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సోమవారం రోజున క్షేత్రస్థాయి-ంలో పరిశీలించారు. త్రైమార్సిక కాల పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల



ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ పట్టుపల్లి వారి ఆధ్వర్యంలో, పదవ తరగతి విద్యార్థులకు,

## పరీక్ష ప్యాడ్లు , పెన్నులు, అందజేత




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ ఉన్నత పాఠశాల లో, పదవ తరగతి విద్యార్థులకు ,లైన్స్ క్లబ్ ఆఫ్ పట్టుపల్లి ,వారి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులు ,పెన్నులు, అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. అధ్యాపకులు ,క్లబ్ అధ్యక్షులు మొయినోద్దీన్ ,పెద్దన, ఎంఈఓ గోపాల్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన నామకరణ వేడుకల్లో పాల్గొన్న

## డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి




కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ మార్డి గ్రామానికి చెందిన కుమ్మరి కిష్టయ్య మనుమరాలీ నామకరణం వేడుకకు సోమవారం హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డిఈ కార్యక్రమంలో వారి వెంట జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, జానీ పటేల్ సాయిలు, బి.రాజు బంధుమిత్రుల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్.మను చౌదరి

**✦ సమస్యలను వెంటనే పరిష్కరించాలి ✦ అర్జీలను పెండింగులో పెట్టరాదు ✦ ప్రజావాణిలో 43 ఫిర్యాదులు**
**✦ ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించిన అధికారులు**




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలనీ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ గ్యారంటీలు, సీఎంఆర్ లక్ష్యాలు పూర్తి చెయ్యాలి

### : అదనపు కలెక్టర్ నాగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....బ్యాంక్ గ్యారంటీలు, సీఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయడంలో రైస్ మిల్లర్స్, బ్యాంకర్స్ వేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయ అదనపు కలెక్టర్ ఛాంబర్ లోఖరీఫ్ 24 -25 సంబంధించి బ్యాంకు గ్యారంటీలు అందజేయడం, సీఎంఆర్ లక్ష్యాల పై బ్యాంకర్స్, రైస్ మిల్లర్స్ తో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు ఈరోజు ఖరీఫ్-2024-25 రబీ-23-24 సీ.ఎం.ఆర్ డెలివరీ, ఖరీఫ్ 24 -25 బ్యాంక్ గ్యారంటీ లపై సమీక్ష నిర్వహించుకున్నామని, జిల్లాలో 94 రైస్ మిల్లు కలవని గడువు లోపు సీఎంఆర్ కు పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని, బ్యాంక్ గ్యారంటీలు అందజేయడంలో బ్యాంకర్లు వేగం పెంచాలని, చెప్పడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాధికారి సురేష్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై, ఎస్ జగదీష్ , ఎల్ డి ఎం నరసింహామూర్తి, సంబంధిత బ్యాంకర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి కలెక్టర్

**✦ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**
**✦ పజావాణిలో 56 దరఖాస్తుల స్వీకరణ : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.
సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణి కి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు 19, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి-01 పెన్షన్ల మంజూరు దరఖాస్తులు-01, ఉద్యోగ ఉపాధి పై-02 ఇతర సమస్యలపై-33 దరఖాస్తుల మొత్తం 56 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తెలిపారు.వాటిని



పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లను కేటాయించాలి :జిల్లా కలెక్టర్.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం రోజున ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ అమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ప్రతి సంవత్సరం 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్ నమోదు చేసుకునేలా చూడాలని తెలిపారు. ఎలక్ట్రోరల్ రోల్ లో ఫోటో, అడ్రస్ ఇతరత్రా అబ్డేట్ చేసేందుకు సహకరించాలని సూచించారు. అవసరమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు మరియు పోలింగ్ స్టేషన్ మార్పు ఇతరత్రా విషయాల కోసం బీ ఎల్ ఓ లకు రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను కేటాయించాలని తెలిపారు. ఈ సమావేశం లో భారతీయ జనతా పార్టీ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా

### సాదుల ఆత్మరాములు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సిద్దిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నంగునూరు కు చెందిన సాదుల ఆత్మరాములు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 210 జారీ చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జీవో కాపీ ని సాదుల ఆత్మ రాములు కు అందించారు. ఈ సందర్భంగా సాదుల ఆత్మారాములు మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్, జగ్గారెడ్డికి , ముఖ్యంగా నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.నర్సా రెడ్డి , చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ధన్యవాదములు తెలిపారు.

## అంత్యక్రియలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని శివాజీ చౌక్ లో భవాని కాలనీ వాసులు నర్వ కిష్టయ్య మరణించిన విషయం తెలుసుకొని సోమవారం వారి స్వగ్రాహానికి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కిష్టయ్య కుమారులు నర్వ రాజు నర్వ మల్లేష్, మరియు మాజీ ఎంపిటిసి అర్జున్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సీసీ క్యాడెట్లకు వీడ్కోలు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ సి సి ఆధ్వర్యంలో సీనియర్ క్యాడెట్లకు సోమవారం రోజున వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ శ్యాము మాట్లాడుతూ కళాశాలలో సీనియర్ క్యాడట్లు 100% సి సర్టిఫికెట్ ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు .విద్యార్థులు దేశ భవితలో కీలకపాత్ర వహించాలని సూచించారు. ఎన్ సి సి క్యాడేట్లు నవ్య భారత నిర్మాణంలో కీలక పాత్ర వహించాలని సమాజంలో జరుగుతున్న దృశ్చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని అందుకు మానసిక పరిపక్వత, సమస్యల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు ఈ సమావేశంలో ఎన్ సి సి కేర్ టేకర్ డాక్టర్ స్వప్న , డాక్టర్ సువర్ణ దేవి, కిషోర్, హరి ప్రసాద్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకులకు త్వరలో తగిన బుద్ధి చెబుతాం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో సమావేశం అయినా కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఏక వచనంతో అసెంబ్లీలో అవమానపరిచిన ఈ బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అలాగే మాజీ మంత్రి కేటీఆర్ కి త్వరలో తగిన బుద్ధి చెబుదామని రంగంపేట గ్రామంలో విలేకరుల సమావేశంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల మల్లేశం గౌడ్ వారిని హెచ్చరించడం జరిగింది.

గత పది సంవత్సరాల కాలంలో అధికార దాహంతో కాలేశ్వరం ముసుగులో వేల కోట్లు దండుకొని జేబులు నింపుకొని ఇంకా అధికార పీఠంపై ఉన్నామని భ్రమలో లేనిపోని ఆరోపణ చేస్తున్న బి ఆర్ఎస్ నాయకులకు తగిన మూల్యం తప్పదని విధంగా నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ ను అవమానించిన బి ఆర్ఎస్ గుండ లకు త్వరలో బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా వారు తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారెళ్ళ



అనిల్ రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొండ కృష్ణ సంగయ్యపేట మాజీ సర్పంచ్ శ్రీశైలం నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్. రమేష్ బీసీ సెల్ నాయకులు వెంకట్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వురడి విజయకుమార్ గాండ్ల కృష్ణ గోవర్ధన్ రెడ్డి జంగిటి నాగరాజు నెల్లిరాజు బోయిని లలిత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో సోమవారం నాడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన, సీసీ రోడ్డు పనులను రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి ఇళ్లు మంజూరు-అవుతాయన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హారినందన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిల్లోడి సతీష్ , మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీటీసీలు బుర్కల పాండు. బాబు పాటిల్ , రహీం, రుద్ర కృష్ణ, నాయకులు సంగన్న, ఇబ్రహీంపూర్ గ్రామ అధ్యక్షుడు ఫేక్ అలీ, నాయకులు అశోక్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



# కర్చల్ గ్రామంలో, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం

రాయికోడ్ కర్చల్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభావంగా జరిగయని తెలిపిన. రాయికోడ్ బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ గారు తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మ వారిని దర్శించుకున్నారు. పవన్ కుమార్ మాట్లాడుతు రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మ వారి ఆసిస్సులు గ్రామ ప్రజలందరికి చల్లగా చూడాలని కోరుకుంటున్నాను అని అన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శించిన వారిలో పవన్ కుమార్ సతీమణి దాడువై నందిని. పవన్ కుమార్ తల్లి దాడువై తుల్జమ్మ. పిల్లలు దాడువై గౌతమ్ సిద్ధార్థ్. దాడువై సిద్విలసిని మరియు బాబాగౌడ్ పాల్గొన్నారు.



## కరెంటు షాక్ తగిలి పాడి ఆవు మృతి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : చేర్యాల మండలం నాగపురి గ్రామ ఆవాసం అయినటువంటి గండికుంటలో పడాల చంద్రయ్య s/o నరసయ్య గారి ఎనబయి వేల రూపాయలు విలువచేసే జెర్సీ ఆవు ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మరణించింది. ఈ ప్రమాదంతో రైతు జీవనోపాధి కోల్పోయాడు. గ్రామ ప్రజలు రైతును ఓదార్చి ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేయాలని తెలిపారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన శివ నూరి శోభన్ గౌడ్

మెదక్ మేజర్ న్యూస్ : సెక్రెటరి లీగల్ సెల్ అథారిటీ, లీగల్ అఫైర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సీనియర్ సివిల్ కోర్టు మరియు జూనియర్ సివిల్ కోర్టు మెదక్ నందు ప్రభుత్వం తరఫున వాదించుటకు శివ నూరి శోభన్ గౌడ్ న్యాయవాదిగా నియామకం పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శివ నూరి శోభన్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## తండ్రి కూతురు కొడుకు అదృశ్యం!



జహీరాబాద్, మేజర్ న్యూస్: జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడుం పల్లి మండలం చిరాగ్పల్లి పోలీస్: జనవరి 17, 2025 నాటి నుండి పర్వతాపూర్ గ్రామానికి చెందిన గురడి గోపాల్ రెడ్డి తండ్రి సంగారెడ్డి, వయసు: 38 సం, లు, అను అతను తన కూతురు గురడి తనుష రెడ్డి కొడుకు గురడి సాత్విక్ రెడ్డి లను సంగారెడ్డి కి తీసుకొని పోయి తిరిగి ఇంటికి రాలేదని, గోపాల్ రెడ్డి తల్లి గురడి శోబామ్మ ఫిర్యాదు ఇవ్వగా, చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని రాజేందర్ రెడ్డి, యస్, ఐ. చిరాగ్ పల్లి తెల్పినారు.



# జాతర ఉత్సవాల్లో పాల్గొన్న బి ఆర్ఎస్ నాయకుడు ఆదర్శ్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవర్గం నగులపల్లి గ్రామం లో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి మరియు శ్రీ బీరప్ప స్వామి జాతర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.ఆర్.ఏస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి .అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి తో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,,తెల్లాపూర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాములు గౌడ్,మాజీ కౌన్సిలర్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# రంగంపేట గ్రామంలో ప్రారంభించిన సిసి రోడ్డు



కొల్చారం మేజర్ న్యూస్: ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన 2.50 లక్షల సీసీ రోడ్డును ఈరోజు మన ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేష్ గౌడ్ రంగంపేట గ్రామంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గోడా కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండాకృష్ణ ఎస్సీ సెల్ నాయకులు మారెల్లి అనిల్ వెంకట గౌడ్ విజయ్ కుమార్ బాయిని లలిత చిలక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండల కేంద్రంలో,

## ఎన్ఆర్ఈజీఎస్ ,నిధులతో సీసీ రోడ్డు ప్రారంభం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: వట్టిపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ వెంకట కాజా ఆశ్రమం పక్కన సీసీ రోడ్డు కావాలని ప్రజలు ,భక్తులు, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ గారిని కోరినారు. వెంటనే ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూపాయలు 15 లక్షలు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సీసీ రోడ్డు వేయడానికి అనుమతించినారు. మంత్రివర్యుల అనుమతితో సోమవారము మండలకాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి, నాయకులు, కార్యకర్తలు ,కలిసి సిసి రోడ్డు ప్రారంభించినారు. సిసి రోడ్డు వేయడానికి అనుమతించినందుకు, ప్రజలు ,నాయకులు ,భక్తులు, మంత్రి దామోదర రాజనర్సింహ గారికి ధన్యవాదములు తెలిపినారు.

# సాగునీరు విడుదల చేయాలని రైతుల ధర్నా

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: లద్నూర్ రిజర్వాయర్ లోకి సాగునీరు విడుదల చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్ మాజీ ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని బొమ్మకూర్ పంప్ హౌస్ వద్ద సోమవారం రైతులతో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రిజర్వాయర్ లోకి సాగునీరు విడుదల చేయకపోవడంతో రిజర్వాయర్ ద్వారా పారే కాలువ నీటి ఆధారంగా సాగుచేసిన వరి పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క ఎకరానికి సుమారు 30 నుండి 40 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేయకపోవడంతో కాలువలు ఎండిపోయి సమీప వ్యవసాయ భూములలో ఉన్న బోరు బావులు ఎండిపోయి సాగు చేసిన పొలాలకు సాగునీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నాం అన్నారు. ఇప్పటికైనా రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేయకపోతే రైతులు మరింత తీవ్రంగా నష్టపోతారని అన్నారు. నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయి పెట్టు బడులు పెట్టిన



రైతులకు ఉరితాల్లే దిక్కని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి లద్నూర్ రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలని లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లద్నూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ కాలనీలో ప్రేమ.. కలహం.. దారుణ హత్య!



సంగారెడ్డి క్రైమ్: ప్రేమగా మొదలై ఘర్షణగా మారి హత్యగా ముగిసిన సంఘటన సంగారెడ్డి పట్టణంలో కలకలం రేపింది. హవేలీ ఘనపూర్కు చెందిన మన్నే వినోద్ (21) కొంతకాలంగా శివాజీ కాలనీకి చెందిన మరియమ్మతో సహజీవనం చేస్తున్నాడు. అయితే, కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. కలహం ముదిరి హత్యగా మారింది. మార్చి 15న రాత్రి తీవ్ర వాగ్వాదం జరగడంతో, కోపోద్రిక్తురాలైన మరియమ్మ వినోద్ను అతని ఇంట్లోనే హత్య చేసింది. స్థానికులు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పోలీసుల దర్యాప్తు: సంగారెడ్డి సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మరియమ్మను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గొడవలే హత్యకు దారితీసినట్లు తెలుస్తోందని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులకు డిక్షనరీల అందజేత -మాజీ సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఇర్కోడు గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ మా రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో డిక్షనరీలను మాజీ సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి అందజేశారు. సోమవారం మండల పరిధిలోని గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిక్షనరీల పంపిణీలో ముఖ్యఅతిథిగా మాజీ సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది ఆర్థికంగా ఉన్న సమాజ సేవ చేయాలనే ఉద్దేశం కొంతమందికి మాత్రమే ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు డిక్షనరీలు అందించాలనే ఉద్దేశం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ప్రతి విద్యార్థి డిక్షనరీల నుంచి భాష నేర్చుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు డిక్షనరీలు అందించడంలో సహకార అందించిన ప్రముఖ సైకాలజిస్ట్ హిప్నో పద్మ కమలాకర్ ను రవీందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి బోర్ర రాజబాబు, మాజీ ఉపసర్పంచ్ స్వామి, ఇర్కోడ్ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మా రెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ నాయకులు శ్రీనివాసరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రారం చోరి కేసును చేధించిన జోగిపేట పోలీసులు

## 12 తులాల బంగారు ఆభరణాలు స్వాదినం

## - జోగిపేట సీఐ డి. అనిల్ కుమార్



అందోల్ మేజర్ న్యూస్: గత నెలలో ఎర్రారం గ్రామంలో జరిగిన చోరి కేసును ఎట్టకేలకు జోగిపేట పోలీసులు చేధించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం జోగిపేట సీ ఐ అనిల్ కుమార్ తెలిపిన ప్రకారం.... అందోల్ మండలం ఎర్రరాం గ్రామానికి చెందిన రాపోలు శేషారెడ్డి గత నెలలో ఇంటికి తాళం వేసి చుట్టాలఇంటికి వెళ్లారు. తిరిగి వారం రోజుల్లో ఇంటికి రాగానే తాళం పగలగొట్టి, బీరువా తెరిచి ఉండడాని గమనించిన శేషారెడ్డి వెంటనే తేదీ 15 ఫిబ్రవరి నాడు పిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు. దర్యాప్తు జరుపుతుండగా అదే గ్రామానికి చెందిన బాయికాడి శ్రీశైలంను అదుపులోకి తీసుకోని విచారణ జరుపగా నేరం ఒప్పుకొని చోరి చేసిన 1.60 లక్షలు బెట్టింగ్ ఆడినట్లు, నిందితుడి వద్ద 8 తులాల బంగారం, 3.20 లక్షల విలువ చేసే రోల్డ్ గోల్డ్ లను స్వాదినం చేసుకున్నమన్నారు. దింతో నిందితుడికి కోర్టులో హాజరు పరిచ్చినట్లు అయన తెలిపారు. ఇట్టి కేసులో ఏ ఎస్ ఐ ప్రసాద్, కానిస్టేబుళ్లు సంజీవ్, అరవింద్, నర్సింహా గౌడ్, సురేష్ లు నేరస్తుడిని పట్టుకోవడములో చాక చక్యముగా వ్యవ హరించినారని అన్నారు.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న ఉష్ణోగ్రత ప్రజలు అప్రమత్తంతోపాటు తగిన చర్యలు తీసుకోవాలని మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తెలిపారు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ జారీ చేయడంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరం అయితేనే బయటకు రావాలని వచ్చేముందు వాహనదారులు తలకు హెల్మెట్ ధరించాలని తెలిపారు హైదరాబాద్ సంగారెడ్డి మంచిర్యాల జిల్లాలలో 42 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ఒకవైపు ఎండలు పెరగడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు అవసరమైతేనే తప్ప ఎండలో బయటకు వెళ్లకూడదని సూచించారు బయటకు వెళ్లిన గొడుగులు వెంట తీసుకువెళ్లాలని సూచించారు ఎండ బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు.

# గుండ్ల చెరువు డబల్ బెడ్ రూమ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## నిరంతరం ప్రజల రక్షణలో పోలీసులు : టూ టౌన్ సిఐ ఉపేందర్




సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల చెరువు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా

నార్కోటిక్స్ డాగ్స్ తో అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు చేశారు. శనివారం సాయంత్రం నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో పట్టణ ప్రజలకు రక్షణా పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఆ తర్వాత ప్రజలను ఉద్దేశించి టూ టౌన్ సిఐ ఉపేందర్ మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి,ప్రజలకు భద్రతా భావం,సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడంలో భాగంగా ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని అందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టినట్టు తెలిపారు. గంజాయి, డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేసిందని నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఎలాంటి పేపర్లు లేని ఇరవై నాలుగు టూ వీలర్లు,ఒక ఆటో స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటికి సంబంధించిన పత్రాలు చూపించి వాహన దారులు తీసుకొని వెళ్లొచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి వాహనాలకు ఆర్ సి,ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించారని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి,గుట్కాలు అమ్ముతున్నా,కలిగి ఉన్నా కూడా వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేదా డయల్ 100 కు ఫోన్ చేసినా వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ వాసుదేవరావు,సిద్దిపేట టూ టౌన్ వన్ టౌన్ ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మద్దూర్ మండలంలోని సలాకాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పోలోజు లక్ష్మి నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని తెలంగాణ జాగృతి మద్దూర్ మండల కన్వీనర్ గడిపే అనిల్ కుమార్ సోమవారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి అవసరాల రిత్యా తమవంతుగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమ కుటుంబానికి తమ వంతుగా చేయూతనందించి సహాయాన్ని చేసిన గడిపే అనిల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దుబ్బాక ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

✦ మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగు లోకి నీటి విడుదల ✦ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపిన : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:: దుబ్బాక నియోజక వర్గంలో ని కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి చేసిన విజ్ఞప్తి కి మంత్రివర్యులు తక్షణమే స్పందించారన్నారు.సోమవారం రోజున అసెంబ్లీ లో మంత్రిని కలిసిన కొత్త ప్రభాకర్ రెడ్డి. పంట పొలాలు ఎండిపోతున్నాయని కూడవెల్లి వాగు నీళ్లు లేక వట్టి పోయిందని కూడవెల్లి వాగు లోకి మల్లన్న సాగర్ జలాలు విడిచి దుబ్బాక నియోజకవర్గం లోని రైతుల పంట పొలాలు కాపాడాలని కోరారు.ఎమ్మెల్యే విజ్ఞప్తి కి స్పందించిన మంత్రివర్యులు వెంటనే నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని ఎమ్మెల్యే తెలిపారు. వాగు ప్రవహిస్తున్నందున వాగు పరివాహక రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. తాను చేసిన విజ్ఞప్తి కి స్పందించి నీటి విడుదల చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. చిన్న శంకరంపేట రామాయంపేట కాలువలకు నీటి సరఫరా పెంచాలని మంత్రివర్యులు అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.



# నేడు కౌడిపల్లి లోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవము



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం శ్రీ శ్రీ శ్రీ మాదవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి ఆలయ నిర్మాణ దాత, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నేడు దేవతా మూర్తుల అభిషేకం, అలంకరణ గోపూజ, గురుపూజ, గణపతి పూజ, స్వస్తివాచనం, అంకురారోపణం, నాంది, దేవతాహ్వానము, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, ఋత్విగ్వరణం, దీపారాధన, సర్వతోభద్ర మంటపారాధన, మాత్రుక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక మంటపారాధన, అగ్నిప్రతిష్ఠ, స్థాపిత దేవతా, శ్రీ సూక్త, పురుష సూక్త, మన్యు సూక్త, రుద్ర హవనము. బలిప్రధానం – మహా పూ–ర్ణహుతి, శాంతి కళ్యాణము, మంగళహారతి, మంత్ర పుష్పము, మహాదాశీర్వచనము, తీర్థప్రసాద వినియోగము, అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు కావున భక్తులందరూ ఈ మహత్కార్యములో పాల్గొని భగవంతుని కృపను పొందవలసినదిగా ఆలయ కమిటి కోరారు.

# పటాన్ చెర్ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ



ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సోమవారం నాడు పటాన్ చెర్ పోలీసు స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను, తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డ్లను పరిశీలిస్తూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని యస్.హెచ్.ఓ వినాయక్ రెడ్డి ను సూచనలు చేశారు. జిల్లాలో అధికంగా పటాన్ చెర్, అమీన్పూర్ ప్రాంతాలలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ నేరాలలో విద్యావంతులే అధికం అని సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగుల తాకిడి, స్కూల్స్, కళాశాల బస్సుల వలన అధిక ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, దీనిని అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఓ కు పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ.. అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది 24X7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.

# సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల ధర్నా

**అనంతరం దుబ్బాక తహసీల్దారు కు వినతి పత్రం అందించిన**

## సి.ఐ.టి.యు నాయకులు

సిద్దిపేట్ మేజర్ న్యూస్... సిద్దిపేట జిల్లా దుబ్బాక తాహాసిల్దారు కార్యాలయం ఎదుట సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు అనంతరం ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఉప తాసిల్దార్ కు వినతి పత్రంపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా కోశాధికారి జి భాస్కర్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూపాయలు 18,000 ఫిక్స్ వేతనం నిర్వహించాలని ప్రమోషన్ పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర
సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ నియమిస్తామని వేసిన కమిటీ ఆశ వర్కర్ల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని అదే విధంగా ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయింది రూపాయలు 50 ..లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని , మరణిస్తే ఖర్చులు రూపాయలు 50,000 ఇస్తామని అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు టార్గెట్స్ రద్దు చేస్తామని, నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని గుర్తు చేశారు ఆశా వర్కర్లతో స్ఫుటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కిందిస్థాయి అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశా వర్కర్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ,వేతనాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించని యెడల భవిష్యత్ కార్యక్రమాలు ఉధృతం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు మహేష్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, శ్యామల శారద, చంద్రకళ, వసుంధర ,తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామి కళ్యాణంలో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం ఖానాపూర్ కె గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి మరియు మేడాలమ్మ, కేతమ్మల కళ్యాణ మహోత్సవానికి సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రభు, పంచాయతీ కార్యదర్శి పవన్ నాయకులు మోహన్ సాగర్, బీరప్ప, విఠల్ గొండ, అంజి గొండ, నాందేవ్, పోచయ్య వెంకట్, సుధాకర్, బాపల్లి పరివార్ మరియు భక్తులు ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను

## ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నిజాంపేట మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన హట్కరి శంకర్ రావు కుమారుడు సంజయ్ వివాహం ఎన్ కన్వెన్షన్ హాల్లో లో జరుగగా ఆ వేడుకకు సోమవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఉపసర్పంచ్ రామచంద్ర రావు పటేల్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేధింపులకు వివాహిత బలి



నారాయణఖేడ్, మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని కంగ్టి మండల్ నాగన్ పల్లి గ్రామనికి చెందిన పొగుల సుజాత భర్త రవీందర్ రెడ్డి, వీరికి ముగ్గురు కూతుర్లు. అయితే వారిలో రెండవ కూతురు పేరు పొగుల మహేశ్వరి (22) గృహిని భీంరా గ్రామానికి చెందిన బోనడ్ల పండరీ రెడ్డి కి ఇచ్చి రెండు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో పెళ్లి జరిపించారు. ప్రస్తుతం మహేశ్వరి కి ఇద్దరు కొడుకులు సంతానం కలరు. అయితే గత కొన్ని రోజులుగా భర్త పండరీ రెడ్డి, మామా గంగారెడ్డి మరియు బావ బశిరెడ్డి ముగ్గరు కలసి మృతురాలు మహేశ్వరికి అదనపు కట్నం తీసుక రావాలని వేదించగ గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి పంపించారు. అయిన పద్ధతి మార్చుకొని భర్త వేధింపులు అలాగే కొనసాగించారు. వారి వేధింపులు భరించలేక సోమవారం ఉదయం 06.00 గంటల సమయంలో ఇంట్లో దులనికి ధోతితో ఉరి వేసుకుని తను చాలించింది.